# రిపబ్లిక్ హిందుస్థాన్
తెలుగు దినపత్రిక








హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 100 బుధవారం 29-07-2026 పేజీలు : 4 వెల : 4




## రేపిస్టులకు మద్దతు ఇచ్చిన...

- ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ మంత్రి పదవా..?
- ప్రధానిపై రాహుల్ ధ్వజం

కేంద్ర నూతన విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషిని ప్రధాని మోదీ నియమించిన సంగతి తెలిసిందే. అయితే, ప్రహ్లాద్ జోషి నియామకంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. ప్రహ్లాద్ జోషి అత్యంత మోసకారి అని, పైగా రేపిస్టులకు మద్దతు పలికారని రాహుల్ అన్నారు. అలాంటి వ్యక్తికి విద్యాశాఖ మంత్రి పదవి ఎలా ఇస్తారని ప్రధాని మోదీని రాహుల్ ప్రశ్నించారు. మంగళవారం పార్లమెంట్ వెలుపల రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మోదీ తీరుపై ఘాటు విమర్శలు చేశారు. “ఒక పక్క విద్యార్థులు, యువత దేశ విద్యావ్యవస్థపై ఆందోళన చేస్తున్నారు. ఎందరో యువతులు కూడా ఈ నిరసనల్లో పాల్గొంటున్నారు. వారిపై దాడి చేశారు. పైగా.. రేపిస్టులకు మద్దతు పలికిన వారి (ప్రహ్లాద్ జోషి)ని బీజేపీ నియమించింది. ఆయన అత్యంత నీచమైన వ్యక్తి. అత్యాచారం చేసేవారికి మద్దతుగా నిలిచేవారికంటే చెడ్డవారు ఉండరు. అలాంటిది ఆ వ్యక్తే దేశ విద్యాశాఖ మంత్రి అయ్యారు. క్యాబినెట్‌లో ఎంతో మంది ఉన్నారు. వారిలో ఇంకెవరినైనా ప్రధాని మోదీ విద్యాశాఖ మంత్రిగా

## పెళ్లిపిల్ల స్నేహితురాలి వెన్నెముక విరిగేలా చేసిన ప్రాంక్..



- బాధ్యులకు రూ.32 లక్షల జరిమానా వేసిన కోర్టు..!
- ఈ ఘటన 2023 అక్టోబర్‌లో జరిగింది.
- 2018లో గైజౌ ప్రావిన్స్‌లో ఒక వరుడు వివాహ వేడుక

చైనా (జష్ట్రఉఖ) లో జరిగిన ఒక పెళ్లి వేడుక తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. పెళ్లి తంతులో భాగంగా జరిగిన ఓ సంప్రదాయ వేడుకలో పెళ్లికుమార్తె (దీతీఱనవ) కు మెయిడ్‌గా ఉన్న ఆమె 20 ఏళ్ల స్నేహితురాలు జాంగ్ వెన్నెముక విరగింది. దాంతో ఆమె శాశ్వత వైకల్యానికి గురై మంచానికే పరిమితమైంది. దీనిపై బాధితురాలు కోర్టును ఆశ్రయించగా.. కోర్టు వధూవరులతోపాటు వేడుకలో పాల్గొన్న పలువురు సభ్యులను బాధ్యులను చేస్తూ తీర్పు ఇచ్చింది.సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ కథనం ప్రకారం.. ఈ ఘటన 2023 అక్టోబర్‌లో జరిగింది. పెళ్లి సందర్భంగా నిర్వహించిన సంప్రదాయ హున్నావో వేడుక (ర్యాగింగ్ లాంటి వేడుక) జాంగ్ పాలిట శాపమైంది. హున్నావో అనేది ఒక పురాతన చైనీస్ ఆచారం. ఈ వేడుక వాస్తవానికి శక్తులను తరిమికొట్టడానికి, నూతన వధూవరులు, అతిథుల మధ్య ఉన్న బిడియాన్ని తొలగించడానికి




## హైడ్రా మేము తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణ - సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,(రిపబ్లిక్ హిందుస్థాన్): హైడ్రా మేము తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం మీడియాతో మాట్లాడారు. ఏ అధికారిని నియమించాలనే విచక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. బిఆర్ఎస్ నేతలు దురుద్దేశంతో కేసులు వేసి కోర్టును తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. కోర్టు తీర్పుని పరిశీలించి తదుపరి కార్యాచరణ రూపొందిస్తాం. హైడ్రా కార్యాచరణ పైన తమకు పూర్తి స్పష్టత ఉంది. డబ్బులు పెట్టి సోషల్ మీడియాలో హైడ్రా పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కబ్జా కోర్లే హైడ్రా వద్దంటున్నారని, గండిపేట బతుకమ్మ కుంటలను ఆక్రమించింది పేదల పెద్దలా? అని ప్రశ్నించారు. కబ్జా కోర్లకు మీడియా కూడా సహకరించకూడదన్నారు రేవంత్. హైడ్రా పనులు కొనసాగించి తీరుతామని రేవంత్ స్పష్టం చేశారు.సోమవారం హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్‌ను తొలగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. 63 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్నాయని, పదే పదే కోర్టు తీర్పులను ఉల్లంఘించడం చట్టాన్ని అతిక్రమించడమేనని కోర్టు పేర్కొ

## పత్తాలేని ‘పీఆర్సీ’



“వాగ్దానాలు వినిపిస్తున్నాయి... సమావేశాలు జరుగుతున్నాయి... ప్రకటనలు వస్తున్నాయి... కానీ పీఆర్సీ మాత్రం కనిపించడం లేదు” నేడు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల మనసులో వినిపిస్తున్న నిశ్శబ్ద ఆవేదన ఇదే. ఒకప్పుడు ప్రతి వేతన సవరణ ఉద్యోగుల జీవితంలో కొత్త ఆశలను నింపేది. కానీ, ఇప్పుడు పే రివిజన్ కమిషన్ (పిఆర్‌సి) అనే మాట ఆశ కంటే అనిశ్చితికే ప్రతీకగా మారుతోంది. ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా నడవాలంటే ఉద్యోగులే ప్రధాన బలం. “పల్లె పాఠశాల నుంచి రాష్ట్ర సచివాలయం వరకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా కలెక్టర్ల కార్యాలయం వరకు ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించేది ఉద్యోగులే. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ వారి కృషి వల్లే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్నాయి. అలాంటి ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పీఆర్సీ నిరవధికంగా ఆలస్యం కావడం సహజంగానే ఆందోళనకు దారితీస్తోంది. గత కొన్నేళ్లుగా జీవన వ్యయం గణనీయంగా పెరిగింది. విద్యా ఖర్చులు, వైద్య వ్యయాలు, గృహ అద్దెలు-ప్రతి కుటుంబం ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది. అయితే ఉద్యోగుల ఆదాయం మాత్రం అదే వేగంతో పెరగడం లేదు. వేతన సవరణ ఆలస్యం కావడంతోపాటు పెరుగుతున్న ద్రవ్యోల్బణం అనుగుణంగా ప్రభుత్వం ఇవ్వాల్సిన ఆరు డిఏలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఆరు డి.ఎ.లు మొత్తం కలిపితే పీఆర్సీ ఫిటమెంట్‌లో యాభై శాతం వరకు ఉంటుంది. రావలసిన వీటి లోటుతో మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతోంది.పీఆర్సీ అనేది ప్రభుత్వం ఇచ్చే దాతృత్వం కాదు. ఉద్యోగుల సేవలకు కాలానుగుణంగా ఇచ్చే న్యాయమైన గుర్తింపు. ఉద్యోగుల కొనుగోలు శక్తిని కాపాడటం, ద్రవ్యోల్బణ ప్రభావాన్ని తగ్గించడం, సేవా ఉత్సాహాన్ని పెంపొందించడం దీని ప్రధాన

## రూర్ బాధితులకు ఉద్యోగాల కేటాయింపు రద్దు.. సీఎం విజయ్ సర్కార్‌కు మద్రాస్ హైకోర్టు షాక్!

తమిళనాడు ,(రిపబ్లిక్ హిందుస్థాన్):: సీఎం విజయ్‌కి మద్రాస్ హైకోర్టు నుంచి గట్టి షాక్ తగిలింది. కరూర్ తొక్కిసలాట బాధితుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూ విజయ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రాజ్యాంగ నిబంధనలకు లోబడే ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు జరగాలని, కేవలం అర్హత మరియు నైపుణ్యం ఉన్నవారికి మాత్రమే ఉద్యోగాలు దక్కాలని స్పష్టం చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన తాత్కాలిక నియామక ఉత్తర్వులను కోర్టు రద్దు చేసింది.అసలు ఏం జరిగిందంటే.. గతేడాది విజయ్ టీవీకే ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతి చెందగా, బాధితులకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఇటీవల 32 మందికి తాత్కాలిక ఉద్యోగ పత్రాలు అందజేసింది. అయితే, నిబంధనలను పక్కనపెట్టి నియామకాలు చేపట్టారంటూ ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్రా కళగం (ూ×ూణవీఖ) నేత ఆర్.బి. ఉదయ్‌కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ కీలక తీర్పు ఇచ్చింది. ప్రభుత్వ ఉద్యోగాలు ఉచితంగా పంచిపెట్టేవి కాదని, తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ుచీూుజ) వంటి రాజ్యాంగబద్ధ సంస్థల ద్వారానే పారదర్శకంగా భర్తీ ప్రక్రియ జరగాలని పేర్కొంటూ, ప్రభుత్వ చర్యలపై నియంత్రణ లేకపోతే అరాచకత్వం ఏర్పడుతుందని హెచ్చరించింది. దీంతో ఈ తీర్పుపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుంది అనేది చూడాలి.

## ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి అరెస్ట్..!

పరారీలో ఉన్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి (ఖఝఎ ఖతీఱంష్ట్రఉఖ =వసఎఎ) అరెస్టయ్యారు. మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉదయ్ కృష్ణారెడ్డిని మిర్యాలగూడలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రెండురోజులుగా గాలిస్తున్న పోలీసులు మంగళవారం ఆయనను అరెస్ట్ చేశారు. దాంతో, బాధితురాలి ఫిర్యాదుపై ఉదయ్ కృష్ణారెడ్డి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనున్నారు.మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల ఆరోపణుల ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు. గత రెండు రోజులుగా పోలీసుల కళ్లుగప్పి తిరుగుతున్న ఆయన మంగళవారం మిర్యాలగూడలో అరెస్టయ్యారు. ఉదయ్ కృష్ణారెడ్డిని హైదరాబాద్ తీసుకొచ్చి స్టేట్‌మెంట్ రికార్డు చేయనున్నారు పోలీసులు.హైదరాబాద్ అకాడమీలో తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల కేసులో ఇరుక్కున్నారు ఉదయ్ కృష్ణారెడ్డి. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఉదయ్ కృష్ణారెడ్డి స్టేట్‌మెంట్ రికార్డ్ చేసేందుకు ప్రయత్నించగా.. ఆయన అందుబాటులో లేరు. హైదరాబాద్‌లోని రెండు అడ్రస్‌ల్లోనూ ఆయన కనిపించలేదు. గత 4 రోజులుగా ఉదయ్ కృష్ణారెడ్డికి నోటీసులు ఇచ్చేందుకు ప్రయత్నించిన పోలీసులు.. చివరకు ఆయన పరారీలో ఉన్నారని నిర్ధారించుకున్నారు. ఆయన కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు ఆయన మిర్యాలగూడలో పోలీసులకు చిక్కారు.

## జాన్సన్ అండ్ జాన్సన్ వ్యాజ్యం.. బిలియన్ డాలర్ల పరిహారానికి అంగీకారం


2




మొదటిపేజీ తరువాయి

## పెళ్లిపిల్ల స్నేహితురాలి వెన్నెముక విరిగేలా చేసిన ప్రాంక్.. పెళ్లిపిల్ల స్నేహితురాలి వెన్నెముక విరిగేలా చేసిన ప్రాంక్..




ఉద్దేశించబడింది. అయితే సంవత్సరాలు గడిచేకొద్దీ ఈ వేడుక రూపాలు మార్చుకుంటూ ప్రమాదకర వేడుకగా మారింది. దీనిపై ఎప్పటి నుంచో విమర్శలు వస్తున్నాయి.హున్నావో వేడుకలో భాగంగా జాంగ్‌ను దాదాపు 10 మంది పురుషులతో (వారిలో చాలామంది వరుడి స్నేహితులే) ఒక గదిలో ఒంటరిగా వదిలేశారు. ఆమెను ఆ పురుషులు ఒక అల్మరా నుంచి బయటకు లాగి, మంచం మీదకు విసిరి, ఆపై ఒక దుప్పటితో గాల్లోకి ఎగురవేశారు. ఆ తర్వాత అందుకున్నారు. అలాగే రెండోసారి ఎగురవేసి అందుకోవడంలో విఫలమయ్యారు. దాంతో జాంగ్ వెన్నెముక విరిగిపోయింది. ఆస్పత్రికి తరలించగా 18 రోజులపాటు చికిత్స తీసుకుంది. ఆగస్టు 2024లో నిర్వహించిన ఫోరెన్సిక్ న్యాయ మదింపులో ఆమె గాయాన్ని గ్రేడ్ 9 వైకల్యంగా వర్గీకరించారు, ఇది 20% శాశ్వత వైకల్య రేటింగ్‌కు సమానం.ఆమె వైద్య ఖర్చులు, మానసిక క్షోభకు పరిహారంగా 2,70,000 యువాన్లు (రూ.38 లక్షలు) కోరుతూ ఈ ఘటనలో పాల్గొన్న వధూవరులు మరో తొమ్మిది మందిపైన దావా వేశారు. కోర్టు చివరికి ఆమెకు సుమారు 2,30,000 యువాన్లు (సుమారు రూ. 32 లక్షలు) ఇవ్వాలని ఆదేశించింది. పెళ్లి నిర్వాహకులుగా ఈ ప్రాంక్ గురించి తెలిసి కూడా దానిని ఆపడంలో విఫలమైనందున, నూతన వధూవరులు 40 శాతం బాధ్యత వహించాలని కోర్టు తీర్పు ఇచ్చింది. జాంగ్‌ను అల్మరా నుంచి బయటకు లాగి, ఈ చిలిపి పని చేయమని సూచించిన వ్యక్తిని 20 శాతం బాధ్యుడిగా పరిగణించగా, మిగిలిన వారు ఇందులో తమకు ప్రమేయం లేదని నిరూపించుకోవడంలో విఫలమైనందున, మిగిలిన 40 శాతం పరిహారాన్ని పంచుకోవాలని ఆదేశించింది.కాగా, చైనా పెళ్లిళ్లలో జరిగే ప్రమాదకరమైన ర్యాగింగ్ ఘటనలు తరచూ వార్తల్లో నిలుస్తూనే ఉన్నాయి. 2018లో గైజౌ ప్రావిన్స్‌లో ఒక వరుడు వివాహ వేడుకలో భాగంగా జరిగే ఒక ప్రాంక్ నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుండగా కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. ఈ ఏడాది ప్రారంభంలో అదే ప్రావిన్స్‌కు చెందిన మరో వరుడు ఇలాంటి ఆచారం నుండే తప్పించుకునే క్రమంలో కాలు విరగ్గొట్టుకున్నాడు. ఆ తర్వాత దీనికి బాధ్యులైన వారు అతనికి 50,000 యువాన్ల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది.

# జాన్సన్ అండ్ జాన్సన్ వ్యాజ్యం..
# బిలియన్ డాలర్ల పరిహారానికి అంగీకారం




ప్రపంచ ప్రఖ్యాతి చెందిన సంస్థ జాన్సన్ అండ్ జాన్సన్ (జీశీష్ట్రఅంశీఅ ఖఅ. జీశీష్ట్రఅంశీఅ) బేబీ టాల్కమ్ పౌడర్ ఉత్పత్తిపై 15 ఏండ్లుగా కోర్టులో వ్యాజ్యం నడుస్తుంది. కేసులు వేసిన బాధితులకు పరిహారం చెల్లించేందుకు కంపెనీ ముందుకు వచ్చింది. దీంతో సుమారు 76,000 మందికి దాదాపు 5.5 బిలియన్ డాలర్ల (రూ. 52,663 కోట్లు) పరిహారం ఇచ్చేందుకు సిద్ధమని వెల్లడించింది. 95 శాతం మంది అంగీకరిస్తే దశాబ్దాల పోరాటానికి తెరపడే అవకాశం ఉంది.

### ఏమిటీ ఈ వ్యాజ్యం

యునైటెడ్ స్టేట్స్ (ఖా)లో ఈ కంపెనీకి చెందిన బేబీ పౌడర్‌ను వాడటం వల్ల అండాశయ క్యాన్సర్ (ాఝుతీఝుఅ ఝుఅఎవతీ) వచ్చిందని ఆరోపిస్తూ వేలమంది వినియోగదారులు 15 ఏండ్ల క్రితం కోర్టులో కేసు వేశారు. దీనిలో క్యాన్సర్‌కు కారకమైన 'ఆస్బెస్టాస్' రసాయనం ఉందని వారు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలను ఇప్పటికీ ఖండిస్తూనే ఉన్నా ఏండ్ల తరబడి సాగుతున్న కేసుకు ముగింపు చెప్పాలనే పరిహారం చెల్లించేందుకు ముందుకు వచ్చామని కంపెనీ వెల్లడించింది. ఈ కేసుపై ఇంకా ముందకువెళితే గెలుస్తామన్న నమ్మకం ఉంది. కానీ ప్రాణాలు కాపాడే మందులు, పరికరాలను రూపొందించాలనే లక్ష్యంతో ముందుకెళ్లేందుకు దీనికి ముగింపు పలకాలని నిర్ణయించుకున్నామని పేర్కొంది.

### 7 బిలియన్ డాలర్లకు చేరవచ్చు

ఈ ఏడాదిలో 3 బిలియన్ డాలర్లు చెల్లించి, మిగిలినవి 2028లోగా చెల్లిస్తామని కంపెనీ తెలిపింది. కేసు పెట్టినవారిలో ఎంతమంది దీనికి అంగీకరిస్తారనేదానిపై ఈ పరిహారం ఉంటుందని, ఇది 7 బిలియన్ డాలర్లకుపైగా చేరవచ్చని కంపెనీ భావిస్తుంది. కార్పొరేట్ చరిత్రలోనే అతిపెద్ద, అత్యంత సుదీర్ఘకాలం నడుస్తున్న కేసుల్లో ఒకటైన జాన్సన్ అండ్ జాన్సన్ కేసుకు తెరపడే అవకాశం ఉందని భావిస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి

## రేపిస్టులకు మద్దతు ఇచ్చిన...

నియమించాల్సింది. ఇది ప్రధాని నుంచి ఊహించని స్పందన. ఇతరులెవరినైనా ఎంపిక చేయాల్సింది" అంటూ రాహుల్ విమర్శించారు.నీట్ పేపర్ లీకేజీకీ బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన స్తానంలో మరో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు అప్పగించారు.



## భార్యను ఉరివేసి చంపిన భర్త..
### కుటుంబ సభ్యులకు వీడియో కాల్ చేసి మరీ హత్య

కర్ణాటకలో దారుణం జరిగింది. తన భార్య మీద అనుమానంతో ఆమెను ఉరివేసి చంపేశాడు. అంతేకాదు.. తన భార్య చనిపోతుండగా చూడాలంటూ ఆమె తల్లిదండ్రులకు వీడియో కాల్ కూడా చేశాడు. ఈ ఘటన కర్ణాటక, బంగళ్‌కోట్ జిల్లాలో సోమవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భాగ్యశ్రీ జిగలూరు అనే మహిళకు, ప్రవీణ్ అనే వ్యక్తికి కొంతకాలం క్రితం పెళ్లి జరిగింది. అయితే, పెళ్లైనప్పటి నుంచి అతడికి భార్యపై అనుమానం ఉండేది. తన భార్యకు మరొకరితో వివాహేతర సంబంధం ఉందని భావించేవాడు.దీంతో అనేకసార్లు భార్యాభర్తల మధ్య ఈ అంశంపై విబేధాలు తలెత్తాయి. ప్రవీణ్ ఎప్పుడూ తన భార్యను తిట్టడం, దాడి చేయడం చేసేవాడు. దీంతో ఆమె నిత్యం పుట్టింటికి వెళ్లేది. అలా, ఇటీవల కూడా పుట్టింటికి వెళ్లింది. అయితే, తాజాగా ప్రవీణ్ భార్య పుట్టింటికి వెళ్లి ఆమె తల్లిదండ్రులకు నచ్చుజెప్పాడు. ఇకపై భార్యపై దాడి చేయబోనని, ఆమెను బాగా చూసుకుంటానని, కలిసుంటామని హామీ ఇచ్చాడు.ఆమె మరణించిన తర్వాత కూడా ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాల్ని వారి బంధువలు, స్నేహితులకు షేర్ చేశాడు. ఘటనపై భాగ్యశ్రీ తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అరెస్టు చేశారు. భాగ్యశ్రీ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.





మొదటిపేజీ తరువాయి

# పత్తాలేని 'పీఆర్సీ'



వాగ్దానాలు వినిపిస్తున్నాయి... సమావేశాలు జరుగుతున్నాయి... ప్రకటనలు వస్తున్నాయి... కానీ పీఆర్సీ మాత్రం కనిపించడం లేదు" నేడు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల మనసులో వినిపిస్తున్న నిశ్శబ్ద ఆవేదన ఇదే. ఒకప్పుడు ప్రతి వేతన సవరణ ఉద్యోగుల జీవితంలో కొత్త ఆశలను నింపేది. కానీ, ఇప్పుడు పే రివిజన్ కమిషన్ (పిఆర్‌సి) అనే మాట ఆశ కంటే అనిశ్చితికే ప్రతీకగా మారుతోంది. ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా నడవాలంటే ఉద్యోగులే ప్రధాన బలం. "పల్లె పాఠశాల నుంచి రాష్ట్ర సచివాలయం వరకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా కలెక్టర్ల కార్యాలయం వరకు ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించేది ఉద్యోగులే. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ వారి కృషి వల్లే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్నాయి. అలాంటి ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పీఆర్సీ నిరవధికంగా ఆలస్యం కావడం సహజంగానే ఆందోళనకు దారితీస్తోంది. గత కొన్నేళ్లుగా జీవన వ్యయం గణనీయంగా పెరిగింది. విద్యా ఖర్చులు, వైద్య వ్యయాలు, గృహ అద్దెలు-ప్రతి కుటుంబం ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది. అయితే ఉద్యోగుల ఆదాయం మాత్రం అదే వేగంతో పెరగడం లేదు. వేతన సవరణ ఆలస్యం కావడంతోపాటు పెరుగుతున్న ద్రవ్యోల్బణం అనుగుణంగా ప్రభుత్వం ఇవ్వాల్సిన ఆరు డిఏ లు పెండిం గ్‌లో ఉన్నాయి. ఈ ఆరు డి.ఎ.లు మొత్తం కలిపితే పీఆర్సీ ఫిటమెంట్‌లో యాభై శాతం వరకు ఉంటుంది. రావలసిన వీటి లోటుతో మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతోంది.పీఆర్సీ అనేది ప్రభుత్వం ఇచ్చే దాతృత్వం కాదు. ఉద్యోగుల సేవలకు కాలానుగుణంగా ఇచ్చే న్యాయమైన గుర్తింపు. ఉద్యోగుల కొనుగోలు శక్తిని కాపాడటం, ద్రవ్యోల్బణ ప్రభావాన్ని తగ్గించడం, సేవా ఉత్సాహాన్ని పెంపొందించడం దీని ప్రధాన ఉద్దేశ్యం. కాబట్టి దీన్ని ఆలస్యం చేయడం అనేది వేలాది కుటుంబాల ఆర్థిక ప్రణాళికలను ప్రభావితం చేసే అంశం.ఉద్యోగ సంఘాలు పలుమార్లు ప్రభుత్వ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లాయి, వినతిపత్రాలు అందజేశాయి, చర్చలూ నిర్వహించాయి. అయినప్పటికీ స్పష్టమైన కాలపట్టిక లేకపోవడం ఉద్యోగుల్లో అసంతృప్తిని పెంచుతోంది. అనిశ్చితి ఎప్పుడూ అసంతృప్తికి దారితీస్తోంది. అసంతృప్తి పని సామర్థ్యాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది.ప్రభుత్వం కూడా తనవైపు ఆర్థిక పరిమితులు, సంక్షేమ పథకాల భారం, ఆదాయ-వ్యయ సమతుల్యత వంటి సవాళ్లను ఎదుర్కొంటుందనేది వాస్తవం. కానీ, ఆర్థిక క్రమశిక్షణ పేరుతో ఉద్యోగుల న్యాయమైన ఆశలను నిరవధికంగా వాయిదా వేయడం సరైన పరిష్కారం కాదు. పరిపాలనలో ఉద్యోగులు భాగస్వాములు, వారిని భాగస్వాములుగానే చూడాలి.ప్రభుత్వం-ఉద్యోగుల సంబంధం విశ్వాసంపై నిలబడాలి. ఆ విశ్వాసాన్ని బలపరచేది పారదర్శకత. పీఆర్సీపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ, కాలపట్టిక, అమలు విధానాన్ని ప్రకటిస్తే ఉద్యోగుల్లో ఉన్న అనిశ్చితి తొలగుతుంది. నిర్ణయం ఆలస్యం కావడం కంటే, స్పష్టత లేకపోవడమే ఎక్కువ ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుత ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల ముందు తమ ఎన్నికల మేనిఫెస్టోలో తమ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరు నెలలోనే పీఆర్సీని అమలు చేస్తామని హామీ నిచ్చింది. కానీ ప్రభుత్వం ఏర్పడి సుమారు మూడేండ్లు దగ్గర పడుతున్నా, కేవలం కమిషన్ వేసి ఎంతో ఆర్భాటంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో సలహాలు సూచనలు లిఖిత పూర్వకంగా తీసుకుంది. కానీ, కనీసం కమిషన్ రికమండేషన్స్ కూడా బహిర్గతం చేయకపోవడం ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల్లో అనుమానాలకు తావిస్తోంది. ఈ విధంగా ప్రభుత్వాలు పీఆర్సీలు ఆలస్యం చేయడం వల్ల సుమారుగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ ఉద్యోగ జీవితంలో రెండు పీఆర్సీ లను కోల్పోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఉద్యోగి గౌరవం కాపాడబడితేనే ప్రభుత్వ పరిపాలన మరింత బలపడుతుంది. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించాలని ప్రతి ఉద్యోగి, ప్రతి కుటుంబం ఆశిస్తోంది.

## అమెరికాలో రోడ్డు ప్రమాదంలో... మహిళ మృతి

హైదరాబాద్,,(రిపబ్లిక్ హిందుస్థాన్): : అమెరికాలో రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన మహిళ మృతి చెందింది. న్యూజెర్సీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లికి చెందిన శ్రీపాతి దీపారెడ్డి (44) భర్త రామకృష్ణారెడ్డితో కలిసి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తూ అమెరికాలోని న్యూజెర్సీలో స్థిరపడ్డారు. కారులో వెళ్తూ న్యూజెర్సీలో సిగ్నల్ వద్ద ఆగగా మరో కారు వచ్చి ఢీకొట్టడంతో దీపారెడ్డి



## దేశ రాజధాని ఢిల్లీలో కుంభవృష్టి.. ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్

ఢిల్లీ,(రిపబ్లిక్ హిందుస్థాన్): దేశ రాజధాని ఢిల్లీ (ణవశ్రీష్ట్రఱ) లో కుండపోత వర్షం (ఎఝుజఎ =ఖఅఆ) కురుస్తోంది. ఎగతెగకుండా కురుస్తున్న వర్షంతో ఢిల్లీ రహదారులు జలమయమయ్యాయి. పలుచోట్ల రోడ్లు నదులను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు తటాకాలుగా మారాయి. రోడ్లపై నీరు నిలువడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.రోడ్లపై వాన నీళ్లు నిలువడంతో పలు కూడళ్లలో ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దాంతో ఉద్యోగాలకు వెళ్లేవాళ్లు, కూలీలు, కార్మికులు, స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. ఇదిలావుంటే ఇప్పటికే ఢిల్లీ వాతావరణ శాఖ అధికారులు ఆరెంజ్ అలర్ట్ జారీచేశారు. అప్రమత్తంగా

# 7.1 తీవ్రతతో జపాన్ లో భూకంపం

హైదరాబాద్,(రిపబ్లిక్ హిందుస్థాన్):జపాన్ దక్షిణ ప్రధాన ద్వీపమైన క్యుషులోని కుమమోటో ప్రాంతంలో మంగళవారం మధ్యాహ్నం 7.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. తీరప్రాంతాలకు సునామీ హెచ్చరికను జపాన్ వాతావరణ శాఖ (జెఎంఎ) జారీ చేసింది. జపాన్ కాలమానం ప్రకారం సాయంత్రం 4:29 గంటలకు సంభవించిన ఈ భూకంపం భూమికి 10 కిలోమీటర్ల లోతులో నమోదైనట్లు జేఎంఏ వెల్లడించింది. భూకంప కేంద్రం టోక్యోకు నైరుతి దిశలో సుమారు 900 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుమమోటో పశ్చిమ ప్రాంతంలో గుర్తించారు. భూకంపం సంభవించిన వెంటనే సునామీ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, ఎటువంటి ప్రాణనష్టం, గాయాలు లేదా ఆస్తినష్టం జరిగినట్లు సమాచారం అందలేదని అధికారులు తెలిపారు. అమెరికాకు చెందిన పసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం (పిటిఎంసి) కూడా స్పందిస్తూ, ఈ భూకంపం కారణంగా స్థానిక తీరప్రాంతాలకు ఆవల ఇతర ప్రాంతాలకు



సునామీ ముప్పు లేదని స్పష్టం చేసింది. అయితే, తీరప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటించాలని, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు జపాన్

# 150 ఏండ్ల తర్వాత ... స్పెయిన్ రాణిగా లియోనోర్



హైదరాబాద్,(రిపబ్లిక్ హిందుస్థాన్) స్పెయిన్ రాజు ఫిలిప్, రాణి లెటిజియాల పెద్ద కుమార్తె యువరాణి లియోనోర్ చిన్న వయసులోనే ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. 13 ఏండ్ల వయసులో స్పెయిన్ రాజ్యాంగ వార్షికోత్సవంలో ఆమె చేసిన ఆత్మవిశ్వాసపూరిత ప్రసంగం ప్రశంసలు అందుకుంది. 12 ఏండ్లకే ప్రతిష్ఠాత్మక 'ఆర్డర్ ఆఫ్ గోల్డెన్ ఫ్లీస్' పురస్కారం అందుకున్నారు. 150 ఏండ్ల తర్వాత స్పెయిన్‌ను పాలించే తొలి రాణిగా చరిత్ర సృష్టించనున్నారు. త్రివిధ దళాల్లో శిక్షణ పొందుతున్న ఆమె స్పానిష్‌తో పాటు ఇంగ్లీష్, ఫ్రెంచ్, అరబిక్, మాండరిన్ భాషల్లో అనర్గళంగా మాట్లాడగలరు. మహిళా సాధికారత,



యువత అభివృద్ధికి ఆమె ప్రత్యేక

## జాబ్ ఫ్రాడ్ కేసులో నలుగురు నిందితుల అరెస్ట్
### – ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్



ఆదిలాబాద్,(రిపబ్లిక్ హిందుస్థాన్):ప్రభుత్వ ఉద్యోగాలు, రుణాలు ఇప్పిస్తామని అమాయక నిరుద్యోగులను నమ్మించి భారీ మొత్తంలో నగదు వసూలు చేసి మోసాలకు పాల్పడిన 4 గురు నిందితులను నార్నూర్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ తెలిపారు.నార్నూర్ పోలీస్ స్టేషన్ క్రైం నెం. 46/2026, సెక్షన్లు 420, 409, 467 ఐపీసీ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ప్రాథమిక విచారణలో నిందితుడు చహకాటి లింబారావు తాను ప్రభుత్వ ఉద్యోగి (ఐటీ)నని తప్పుడు ప్రచారం చేసుకుంటూ, తనకు ఉన్నతాధికారులతో పరిచయాలు ఉన్నాయని నమ్మబలికి ప్రభుత్వ ఉద్యోగాలు, వివిధ రకాల రుణాలు ఇప్పిస్తామని చెప్పి ప్రవీణ్, ఉదయ్,రవీందర్ లతో కలిసి పలువురి వద్ద భారీ మొత్తంలో నగదు వసూలు చేసినట్లు గుర్తించారు. బాధితులకు నకిలీ జాయినింగ్ లెటర్లు ఇచ్చి మోసానికి పాల్పడినట్లు విచారణలో తేలింది. ఈ కేసులో ఫిర్యాదుదారు తోడసం గజానంద్ వద్ద రూ.4 లక్షలు తీసుకుని నకిలీ జాయినింగ్ లెటర్ ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. అలాగే జన్నారం ప్రాంతానికి చెందిన ముగ్గురు, ఇంద్రవెల్లికి చెందిన ఇద్దరితో పాటు ఇప్పటివరకు సుమారు 25 మంది వద్ద నుంచి దాదాపు రూ.70 లక్షల వరకు వసూలు చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.ఈ కేసులో ఇంకా ఎవరైనా బాధితులు ఉన్నట్లయితే ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాలు, రుణాల పేరుతో డబ్బులు కోరే వ్యక్తులను నమ్మకుండా ముందుగా సంబంధిత శాఖల ద్వారా పూర్తి వివరాలు నిర్ధారించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నార్నూర్ ఎస్సై శ్రీ సాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంగా రోడ్లపై పశువులను వదిలిపెట్టిన వారిపై కఠిన చర్యలు
### -- డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి



ఆదిలాబాద్ ,(రిపబ్లిక్ హిందుస్థాన్): జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ పట్టణంలో రోడ్లపై నిర్లక్ష్యంగా పశువులను వదిలిపెట్టే యజమానులపై పోలీసు శాఖ, మున్సిపల్ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారులపై సంచరిస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ, వాహనదారులకు ప్రమాదకరంగా మారిన 22 పశువులను గుర్తించి ఇచ్చోడ గోశాలకు తరలించడం జరిగిందన్నారు. గోశాలలో పశు వులు ఉన్నన్ని రోజులకుగాను విధించే నిర్వహణ రుసుములను సంబంధిత యజమానులే చెల్లించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. నిర్లక్ష్యంగా తమ పశు వులను రోడ్లపై వదిలిపెట్టి ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తూ, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించినముగ్గురి తో పాటు మరి కొందరి పై ఆదిలాబాద్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.గతంలో రోడ్లపై సంచరించే పశువులు చిరు వ్యాపారులు, కూరగాయల వ్యాపారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో, ఓ కూరగాయల వ్యాపారి ఆవును కొట్టడంతో అది మృతి చెందిన ఘటనలో సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందనని, ఈ ఘటనలో పట్టణంలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తాయి, అదేవిధంగా రహదారులపై సంచరించే పశువుల కారణంగా వాహనదారులకు ప్రమాదాలు సంభవించే అవకాశాలు అధికంగా ఉండటంతో ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ దృష్ట్యా జిల్లా ఎస్పీ ప్రత్యేక ఆదేశాల మేరకు ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులకు సైతం పశువులు ఇబ్బందులు కలిగించేలా పొడుస్తూ ఉండటం రోడ్లపై ఇష్టారితిన పడుకొని ట్రాఫిక్కు అంతరాయం కలిగించడం ప్రమాదాలకు కారణం అవడం లాంటి ఘటనలు ఎదురవుతున్న సందర్భంలో ఇలాంటి చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. పశువుల యజమానులు తమ పశువులను రోడ్లపై వదిలివేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి నేలపై కూర్చొని భోజనం చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్

ఉమ్మడి ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యా బోధన, వసతి సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వెళ్లిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు విద్యార్థులతో కలిసి నేలపై కూర్చొని మధ్యాహ్న భోజనం చేశారు.మంగళవారం పర్వతగిరి గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా, వసతి సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థులతో మమేకమయ్యారు.విద్యార్థులను చదువు, వసతి, భోజనం తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.అనంతరం విద్యార్థులతో కలిసి నేలపై కూర్చొని మధ్యాహ్న భోజనం చేశారు. ఐపీఎస్ అధికారిగా పదవీ విరమణ చేసిన ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, ఐఏఎస్ అధికారి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తమతో కలిసి భోజనం చేయడంతో ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## నేర చరిత్ర లేని విద్యార్థులందరినీ తక్షణంత విడుదల చేయాలి

హైదరాబాద్,(ప్రజానేత్ర): నీట్ ప్రశ్నపత్రం లీక్‌కు వ్యతిరేకంగా జంతర్ మంతర్ వద్ద, వివిధ రాష్ట్రాల్లో జరిగిన విద్యార్థుల నిరసనల సందర్భంగా అరెస్టు చేసిన, గతంలో ఎలాంటి నేర చరిత్ర లేని విద్యార్థులందరినీ తక్షణంట విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. గతంలో ఎలాంటి నేర చరిత్ర లేని వారిని కేవలం నిరసనల పేరుతో జైలులో పెట్టకూడదని కోర్టు పేర్కొంది. హింసా ఘటనలు, పోలీసుల అరాచకాలపై నిష్పక్షపాతంగా, పారదర్శకంగా దర్యాప్తు జరిగేలా చూసేందుకు ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసే విషయాన్ని కూడా పరిశీలించవచ్చని కోర్టు పేర్కొంది. పిటిషన్లను విచారిస్తున్న సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జయమల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ కీలక ఆదేశాన్ని జారీ చేసింది.నిరసనల సమయంలో అదుపులోకి తీసుకున్న లేదా అరెస్టు చేసిన 18 ఏళ్లలోపు విద్యార్థులను, నేర చరిత్ర లేని వారిని విడుదల చేయాలని మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్రాలు,

# విద్యార్థులేమైనా ఉగ్రవాదులా? కేంద్ర హోంమంత్రి సమాధానం చెప్పాలి: ప్రియాంక గాంధీ

న్యూఢిల్లీ,(రిపబ్లిక్ హిందుస్థాన్):: నీట్ ప్రశ్నపత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన దమనకాండకు సమాధానం చెప్పాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు. ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులపై దాడి చేయాలని ఎవరు ఆదేశించారని ఆమె సూటిగా ప్రశ్నించారు. వారిపై టియర్ గ్యాస్ ఎందుకు ప్రయోగించారు.. అలాగే విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ప్రయోగించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందంటూ కేంద్రానికి ప్రియాంక గాంధీ వరుసగా ప్రశ్నలు సంధించారు. యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మంగళవారం లోక్‌సభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై యువత ఆగ్రహంతో ఉందని అన్నారు.

దేశ యువతను చూసి కేంద్రం భయపడుతోందని విమర్శించారు. విద్యావ్యవస్థను ఆర్ఎస్ఎస్ కబ్జా చేసిందని ఆరోపించారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ కారణంగా చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం జరగాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రుల బాధను ఎవరు తీరుస్తారని కేంద్రాన్ని ఆమె ప్రశ్నించారు. ఆ తల్లిదండ్రులు ఎంతో ఆవేదనతో ఉన్నారని



పేర్కొన్నారు.ఈ ఆందోళన చేసిన విద్యార్థులు తీవ్రవాదులు కాదు కదా? అంటూ కేంద్రంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయాల్సిన అవసరం ఏమిటని కేంద్రాన్ని నిలదీశారు. ప్రశ్నపత్రాల లీక్‌తో పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీక్ ఘటనలకు కారణమైన మాఫియాను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. పేపర్ల లీక్‌ల వల్ల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ల లీక్‌లతో వేల మంది విద్యార్థుల ఆత్మస్థైర్యం దెబ్బతిందని ప్రియాంక గాంధీ ఆందోళన చెందారు.

మంత్రి పదవికి రాజీనామా చేసిన వ్యక్తికి ఘన స్వాగతమా?: ప్రియాంక

152 సార్లు పేపర్ లీక్స్ జరిగాయని.. అయినా ఒక్కరిపైనా కూడా చర్యల్లేవని కాంగ్రెస్ ఎంపీ పెదవి విరిచారు. ప్రతి ఏటా బడ్జెట్‌లో విద్యాశాఖ కేటాయింపులను తగ్గిస్తున్నారని విమర్శించారు. పదవికి రాజీనామా చేసిన మంత్రికి ఘనస్వాగతం పలకడం.. సిగ్గుపడేలా ఉందని అన్నారు.

ప్రధానికి అర్థం కావడం లేదు: ప్రియాంక

దేశంలో యువత ఏం కోరుకుంటోందో అర్థం కావట్లేదని ప్రధాని మోదీకి ప్రియాంక గాంధీ చురకలంటించారు. మహిళలను అవమానించిన ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ కేటాయించారని ఆరోపించారు. దేశంలో పరీక్షా విధానం ఘోరంగా విఫలమైందని అన్నారు. మార్చుకోవాల్సింది కెమెరా యాంగిల్స్ కాదంటూ మోదీకి సూచించారు. తన మనసులోని యాంగిల్స్‌ను మార్చుకోవాలని మోదీకి స్పష్టం చేశారు. తన సలహాదారులను మార్చుకోవాలని ప్రధాని మోదీకి కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ హితవు పలికారు.

## హైదరాబాద్‌లో దంచికొట్టిన వర్షం.. రోడ్లన్నీ జలమయం

గ్రేటర్ హైదరాబాద్‌లో వర్షం దంచికొట్టింది. ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే సమయంలో వర్షం కురవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హైడ్రా, డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ మాన్సూన్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. కుండపోత వర్షానికి నగరంలోని ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, ఖైరతాబాద్, లక్డీకాపూల్, నాంపల్లి, కోఠి, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, చైతన్యపురి, కొత్తపేట, ఎల్‌బీ నగర్, వనస్థలిపురం, హయత్‌నగర్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అదే సమయంలో బేగంపేట్, సికింద్రాబాద్, మణికొండ, గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ, కొంపల్లి, ఓల్డ్ సిటీ, అంబర్‌పేట్, కాచిగూడ ప్రాంతాల్లోనూ కుండపోత వర్షం పడటంతో రహదారులపై భారీగా నీరు నిలిచింది. పలుచోట్ల వాహనాలు ట్రాఫిక్ తీవ్రంగా స్తంభించి, ఉద్యోగులు, ప్రయాణికులు గంటల తరబడి ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



## పండంటి బిడ్డకు జన్మనిచ్చిన సామజవరగమనా హీరోయిన్..

తెలుగులో సామజవరగమనా చిత్రంతో ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్న హీరోయిన్ రెబా మోనికా జాన్ అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పుకొచ్చింది. జూలై 22న ఆమె ఒక పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఈ శుభవార్తను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటూ, తన ముద్దుల కూతురి పేరు కియారా జోసెఫ్ (ఖఝుతీఝ జీశీంవజూష్త్ర) అని కూడా చెప్పుకొచ్చింది. ఈ వార్త తెలిసిన వెంటనే సినీ ప్రముఖులు, అభిమానులు ఈ దంపతులకు శు భాకాంక్షలు తెలుపుతున్నారు.పోస్ట్‌లో రెబా మోనికా జాన్ స్పందిస్తూ.. "హాలో వరల్డ్, మా చిన్నారి కియారా జోసెఫ్‌కి హాయ్ చెప్పండి. తను మా జీవితాల్లోకి వచ్చిన చిన్న సూర్యకిరణం. గడిచిన కొద్ది రోజులుగా కొత్త అనుభూతిని ఆస్వాదిస్తూ, ఈ బుజ్జి మనిషిని అర్థం చేసుకునే పనిలో ఉన్నాం. మన శరీరం



మరొక ప్రాణానికి జన్మనివ్వడం ఒక అద్భుతం. గత 9 నెలలుగా తను నన్ను ఎంతో ప్రేమగా చూసుకుంది" అంటూ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది.తన భర్త జోయిస్టన్ క్రిస్టోఫర్‌తో కలిసి ఈ కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని, ప్రపంచాన్ని తన కూతురికి తమ దృష్టితో చూపించడానికి, ముగ్గురితో కొత్త జ్ఞాపకాలను సృష్టించుకోవడానికి వేచి చూడలేకపోతున్నామని తెలిపింది.

# రూ.360 కోట్లతో ఎస్సీలకు రుణాలు

ఒంగోలు ,(రిపబ్లిక్ హిందుస్థాన్): ఎస్సీ కార్పొరేషన్ ద్వారా త్వరలోనే రూ.360కోట్ల రుణాలను అందజేయనున్నట్లు మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి వెల్లడించారు. మంగళవారం ఒంగోలు వచ్చిన ఆమె ముందుగా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులు, దళిత సంఘాల నాయకులతో చ ర్చించారు. కార్పొరేషన్ ద్వారా త్వరలో అమలు చేయబోయే పథకాలు, వాటి ద్వారా ఎస్సీ నిరుద్యోగ యువతకు ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. అనంతరం మీడియా సమావేశంలో శ్రీదేవి మాట్లాడారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ.360 కోట్లతో రుణాలను



అందజేస్తామన్నారు. ఎస్సీ నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పొందేందుకు ఇన్నోవా కార్లు, ఎక్స్‌కవేటర్లు, ఈ-ఆటోలు సబ్సిడీపై అందించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. దళిత బాంధవుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్థానం చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచిపోనుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఈడీ అర్జున్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఎల్‌నినో' నుంచి రైతుల్ని ఆదుకోండి
### -సీఎంకు సీపీఐ నేత రామకృష్ణ విజ్ఞప్తి

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతుల్ని ఆదుకుని, ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబును ఆయన కలిశారు.



వర్షాభావం కారణంగా రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని తెలిపారు. మంచినీటి ఎద్దడి లేకుండా సత్వర చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై సీఎం స్పందించారు. ప్రభుత్వం ఇప్పటికే ఎల్‌నినో సమస్యపై దృష్టి సారించిందని, ఆగస్టు 3 నుంచి అన్ని ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నామని చెప్పారు. తాగునీటి సమస్య రాకుండా యంత్రాంగానికి తగిన ఆదేశాలు జారీ చేశామన్నారు. అంతకుముందు విజయవాడలోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో రామకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ గణాంకాల ప్రకారమే 21 జిల్లాలు తీవ్రవర్షాభావ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయని ఆందోళనవ్యక్తంచేశారు.అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో భూములు బీడుగా మారాయని, ఇప్పటికే సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు.

# రైతుల్ని ఆదుకుంటాం..

**పంటల్ని కాపాడుకుందాం...ఎల్‌నినో ఉపద్రవాన్ని సవాల్‌గా తీసుకోవాలి...ఈ కష్టకాలంలో మంత్రులు, అధికారులు...క్షేత్రస్థాయిలో పర్యటించి భరోసా నింపాలి...కంట్రోల్ రూమ్‌తో నిరంతర పర్యవేక్షణ...ఉత్పాతాన్ని ఎదుర్కొనేలా కార్యాచరణ ప్రణాళిక..ఆగస్టు 3 నుంచి అవగాహన కార్యక్రమాలు...ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు సూచనలు..ప్రతి పంటకూ బీమా నమోదు కావాలి...ఏడాదికి సరిపోయేలా పశుగ్రాసం ఉండాలి...వీబీజీ రామ్‌జీ పథకాన్ని వినియోగించుకోవాలి..ఎల్ నినో పరిస్థితులపై సీఎం చంద్రబాబు నిర్దేశం..అంచనాకు మించి ప్రభావం**

అమరావతి ,(రిపబ్లిక్ హిందుస్థాన్):"ఎల్‌నినో ఉపద్రవాన్ని అధికార యంత్రాంగం ఓ సవాల్‌గా తీసుకుని పని చేయాలి. ఈ కష్టకాలంలో రైతులను ఆదుకోవాలి. అన్నదాతలకు సరైన సమాచారాన్ని, సహకారాన్ని అందిస్తూ అండగా నిలవాలి. తీవ్ర ప్రభావిత మండలాల్లో బోర్లు ఆధారంగా పంటలను కాపాడుకునే అంశాన్ని పరిశీలించాలి." అని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వరదలు, తుఫాన్లు వచ్చినప్పుడు ఏ విధంగా ముందస్తు చర్యలు తీసుకున్నారో.. అదేవిధంగా ఇప్పుడు కూడా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.ఇలాంటి సమయంలో మంత్రుల నుంచి అధికార యంత్రాంగం వరకు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు భరోసా నింపాలన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఎల్‌నినో ప్రభావం, ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలు, రైతులకు కల్పించాల్సిన అవగాహన కార్యక్రమాలపై సీఎం సమీక్షించారు. రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం ఏ మేరకు ఉంటుంది? దీనికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై అధికారులు సీఎంకు వివరించారు. జూలైలో 69శాతం లోటు వర్షపాతం నమోదైందని, రానున్న 3నెలల్లో సరాసరి 35-40శాతం లోటు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. జూన్-నవంబరు మధ్య 84.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 55.1 సెంటీమీటర్ల మేరకు వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. అంచనాలకుమించి ఎల్‌నినో ప్రభావం ఉండనుందన్నారు. ప్రస్తుత అంచనా ప్రకారం అన్ని జిల్లాల్లోనూ ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉందని, ముఖ్యంగా పశ్చిమగోదావరి, ప్రకాశం, అన్నమయ్య, కృష్ణా, కడప జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకుంటాయని అధికారులు చెప్పారు.



### లక్షల హెక్టార్లపై ప్రభావం

2.78 లక్షల హెక్టార్లలో పత్తి, 1.07 లక్షల హెక్టార్లలో వరి పంటపై ఎల్‌నినో ప్రభావం చూపుతుందని అధికారులు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో వరికి ఎక్కువ నష్టం వాటిల్లే అవకాశం ఉందని వివరించారు. సీఎం స్పందిస్తూ, వంశధార నుంచి నీరు అందుబాటులోకి వస్తే ఆ నీటిని సద్వినియోగం చేసుకుని పంటలను కాపాలని ఆదేశించారు. రాష్ట్రంలో 122 తీవ్ర ప్రభావిత మండలాలను గుర్తించామని అధికారులు వివరించగా, ఆ మండలాల్లో బోర్లు ఆధారంగా పంటలను కాపాడుకునే అంశాన్ని పరిశీలించాలన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే అంశంపై ఆగస్టు 3 నుంచి రైతులకు అవగాహన కార్యక్రమాలు, వరికి ప్రత్యామ్నాయ పంటలు, అత్యవసర విత్తన ప్రణాళికను రూపొందించినట్లు అధికారులు చెప్పారు. కంది, ఆముదం, మినుము వంటి పంటలను ఇప్పటికే కొందరు వేస్తున్నారన్నారు. ఫసల్‌బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాల కింద 31 వరకు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, వరికి ఆగస్టు 15వరకు సమయం ఉందన్నారు. ఇప్పటికే 6.30 లక్షల హెక్టార్లలో పంటలను బీమా కింద నమోదు చేశామని తెలిపారు.

### బీమా చేయకపోతే.. కలెక్టర్లదే బాధ్యత

రైతు వేసిన ప్రతి పంటకూ బీమా నమోదు చేయాల్సిందేనని సీఎం నిర్దేశించారు. ఏ పంటకైనా బీమా నమోదు చేయకపోతే.. దానికి జిల్లా కలెక్టర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూసుకోవాలన్నారు. ఎల్‌నినో పరిస్థితి ఎప్పటికప్పుడు అంచనా వేసి డేటాను విశ్లేషించాలని సూచించారు. డేటా ఆధారంగా సూచనలివ్వాలన్నారు. వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసేలా రైతు సేవా కేంద్రాల సిబ్బందిని అప్రమత్తం చేయాలని తెలిపారు. "భూగర్భ జలాల పరిస్థితిని కూడా తెలుసుకోవాలి. ఈ సమాచారానికి అనుగుణంగా రైతు సేవా కేంద్రాల ద్వారా సరైన మార్గదర్శకాలు ఇచ్చేలా అధికారులు కృషి చేయాలి. ఎల్‌నినో ప్రభావంపై రైతులకు సరైన సమాచారం అందించగలిగితే.. పెట్టుబడి వృథా కాదు." అని చంద్రబాబు అన్నారు.

### వ్యవసాయ విద్యార్థులతో అధ్యయనం

పశుగ్రాసానికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామని, 5 నెలలకు సరిపడా 286.30 లక్షల టన్నుల పశుగ్రాసం అందుబాటులో ఉంచామని అధికారులు తెలిపారు. అది సరిపోదని, ఎల్‌నినో ప్రభావం ఏడాది పొడవునా కనిపించే సూచనలు ఉండటంతో ఏడాదికి అవసరమైన పశుగ్రాసాన్ని అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. "పశువులకు దాణా కొరత ఉండకూడదు. పాల ఉత్పత్తి తగ్గడానికి వీల్లేదు. ఈ మేరకు వీబీజీరామ్‌జీ పథకాన్ని పూర్తిగా వినియోగించుకోవాలి. అలాగే ఉద్యాన పంటలకు వీబీజీరామ్‌జీ నిధులను వాడుకోవచ్చు.మార్కెట్ యార్డు కమిటీలు, నీటి సంఘాల సభ్యులను ఎల్‌నినో అవగాహన కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలి. వాతావరణ పరిస్థితులను, పంటలను అధ్యయనం చేసేందుకు వ్యవసాయ విశ్వ విద్యాలయ విద్యార్థుల సేవలను వినియోగించుకోవాలి. ఈ మేరకు రైతుసేవాకేంద్రాల సిబ్బందిని కన్వీనర్లుగా నియమించుకుని, కార్యాచరణ అమలు కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి. శాఖల మధ్య సమన్వయం తప్పకూడదు. కూరగాయల ధరలు సహా నిత్యావసరాల ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలి." అని సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలోనూ మొబైల్ రైతుబజార్లను ఏర్పాటు చేయాలన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులు మెరుగు

**- అన్ని విభాగాల్లోనూ ముందంజ**
**- 39 పీహెచ్‌సీల్లో కేవలం నాలుగే సీగ్రేడ్**
**- కాన్పుల విషయంలో కొన్ని వెనుకబాటు**

ఒంగోలు ,(రిపబ్లిక్ హిందుస్థాన్):
రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయి. వీటిలో పలు అంశాలను వైద్యారోగ్యశాఖ ప్రామాణికంగా తీసుకొని జూన్ నెలకు సంబంధించి గ్రేడింగ్‌లు ఇచ్చింది. ప్రకాశం జిల్లాలో ఉన్న మొత్తం 39 పీహెచ్‌సీలలో 15 ఏ-గ్రేడ్ సాధిం చాయి. 20 పీహెచ్‌సీలకు బీ-గ్రేడ్ లభించింది. నాలుగు మాత్రమే సీ-గ్రేడ్‌లో ఉన్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యసేవలకు సంబంధించి ప్రజాప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. ప్రతి రోగి పట్ల వైద్యాధికారులు జవాబుదారీతనంగా ఉండేలా చూడడంతోపాటు వారికి అవసరమైన వైద్య పరీక్షలు, మందులను అందుబాటులో ఉంచింది. ప్రస్తుతం పీహెచ్‌సీలకు గ్రేడింగ్‌లు ఇస్తోంది.ఒక్కో పీహెచ్‌సీలో అవుట్ పేషెంట్ (ఓపీ), ఇన్‌పేషెంట్ (ఐపీ), డెలివరీ, ల్యాబ్ టెస్టులను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం జూన్ నెలకు సంబంధించి గ్రేడింగ్‌లను ఇచ్చింది. మొత్తం నాలుగు అంశాల్లో మూడింటిలో అన్ని పీహెచ్‌సీలు మెరుగైన స్థానాల్లో నిలిచాయి. కాన్పుల విషయంలో మాత్రం కొన్ని వెనుకబడి ఉన్నాయి. కొత్తపట్నం మండలం ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో, రాష్ట్రస్థాయిలో 64వ స్థానంలో నిలిచింది. జె.పంగులూరు పీహెచ్‌సీ జిల్లా స్థాయిలో ద్వితీయ, రాష్ట్రంలో 95వ స్థానంలో ఉంది. మిగిలిన పీహెచ్‌సీలు రాష్ట్ర స్థాయిలో 100 నుంచి 111 స్థానాల్లో ఉన్నాయి. చాకిచర్ల, అమ్మనబ్రోలు, టంగుటూరు, మద్రిపూడి పీహెచ్‌సీలు సీ గ్రేడ్‌కు పరిమితమయ్యాయి.

## ధరణి అక్రమాలపై ప్రత్యేక విచారణ షురూ

చారుసిన్హా నేతృత్వంలో తొలి భేటీ.. అంశాలవారీగా పని విభజన






హైదరాబాద్,(రిపబ్లిక్ హిందుస్థాన్):
ధరణి అక్రమాల నిగ్గు తేల్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక విచారణ బృందం (సెట్) తొలి సమావేశాన్ని మంగళవారం నిర్వహించింది. ఏసీబీ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా నేతృత్వంలో నిర్వహించిన ఈ భేటీలో.. విచారణ బాధ్యతలను అంశాలవారీగా అప్పగించినట్లు తెలిసింది. టెండర్ నుంచి డేటా భద్రత వరకు సమగ్ర విచారణ చేయాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో ఏడుగురు సభ్యుల ఈ కమిటీ తొలి సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. ధరణి పోర్టల్ టెండర్లు, కేటాయింపుల్లో అవకతకవలు జరిగాయా లేదా?, కాంట్రాక్టు పొందిన సంస్థ పై ఉన్న అభియోగాలు, కాంట్రాక్టు అమల్లో ఉండగానే విదేశీ సంస్థకు పోర్టల్ నిర్వహణ బదిలీ, ధరణిలో వ్యక్తిగత వివరాల గోప్యతకు భంగం కలగడం, పోర్టల్ రూపకల్పనలో సాంకేతిక లోపాలు, అనధికారిక లావాదేవీలు, సిస్టమ్ లాగిన్లు లేకపోవడం, దరఖాస్తుదారుల ఐపీ అడ్రస్‌లు నమోదు కాకపోవడం, ప్రభుత్వ ప్రయోజనాలు దెబ్బతీసేలా పోర్టల్ దుర్వినియోగం వంటి అంశాలపై సెట్ లోతైన విచారణ జరపనుంది. 'సెట్'లోని ఏడుగురు సభ్యులూ ఇకపై, ప్రతి వారం భేటీ అయ్యి, ఆ వారంలో వెలుగులోకి వచ్చిన అంశాలపై చర్చించనున్నారు.

అలాగే, ఆ వారం సేకరించిన వివరాలపై కమిటీ ఛైర్‌పర్సన్ చారు సిన్హా అంశాలవారీగా సమీక్ష నిర్వహిస్తారు. విచారణలో అక్రమాలు బయటపడ్డా, ఎక్కడైనా నిర్లక్ష్యం జరిగినట్లు తేలినా.. సంబంధిత బాధ్యులను ప్రత్యేక దర్యాప్తు సంస్థలకు అప్పగించనున్నారు. ధరణిపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించిన కేరళ ప్రభుత్వ సంస్థ.. 22 వేలకుపైగా అనుమానాస్పద భూలావాదేవీలున్నట్టు తన నివేదికలో పేర్కొంది. సుమారు పదివేల ఎకరాల ప్రభుత్వ భూములు చేతులు మారినట్లు గుర్తించింది. ముఖ్యంగా రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాల్లో ఈ తరహా లావాదేవీలు అత్యధికంగా జరిగినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో నిషేధిత జాబితాల నుంచి తొలగించి ప్రైవేటు వ్యక్తులు, రియల్‌ఎస్టేట్ సంస్థలు దక్కించుకున్న భూములకు సంబంధించి సర్వే నంబర్లవారీగా సెట్ విచారణ జరిపే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే ఆయా జిల్లాల్లో డీనోటిఫై చేసిన కేసులు, గతంలో ఇదే విషయంపై 22ఏ జాబితాలో పెట్టిన కారణాలు, ఆ తరువాత ఎందుకు తొలగించారు.. తొలగించిన భూములు ఎవరి చేతుల్లోకి వెళ్లాయి తదితర అంశాలన్ని సెట్ విచారణలో వెలుగులోకి రానున్నాయి.

## ఢిల్లీ పోలీసులపై ఎన్‌హెచ్ఆర్‌సీ సీరియస్

న్యూఢిల్లీ, జూలై 28: జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టిన విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు విచక్షణా రహితంగా బలప్రయోగానికి పాల్పడిన ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్(ఎన్‌హెచ్ఆర్‌సీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై మితిమీరిన బలాన్ని ప్రయోగించడం ప్రాథమిక మానవ హక్కులను ఉల్లంఘించడమేనని స్పష్టం చేసింది. ఈ నెల 20న కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఆందోళనలో నిరసనకారులపై పోలీసుల లాఠీచార్జి, బాష్పవాయు ప్రయోగంపై ఎన్‌హెచ్ఆర్‌సీ సుమోటోగా స్పందించి.. ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు ఈ నెల 25న నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని ఆదేశించింది.



### ఉక్రెయిన్ తీరంలో నౌకలో చిక్కుకున్న 13 మంది

న్యూఢిల్లీ,,(రిపబ్లిక్ హిందుస్థాన్):
ఉక్రెయిన్‌లోని చోర్నోమార్స్క్ పోర్టులో చిక్కుకున్న ఎంవీ ఆమిర్1 అనే సరకు రవాణా నౌకలో 13 మంది భారతీయులు సహా 15 మంది నావికులు ఇరుక్కుపోయారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పోర్టు సమీపంలో క్షిపణి, డ్రోను దాడులు విపరీతంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నౌకలోని నావికులంతా ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నావికులను కాపాడాలని, సురక్షిత ప్రాంతానికి తరలించాల. ఫార్వర్డ్ సీమెన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా(ఎ?ఫఎ?సయూఐ) కేంద్ర ప్రభుత్వాన్ని, షిప్పింగ్ కంపెనీని, ఇతర అధికారులను అభ్యర్థించింది.